# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

**పత్రికా ప్రకటన.** **తేదీ.26.09.2025.**

**ఉచిత క్యూలైన్ల మార్గం గుండా నడుచుకుంటూ అమ్మవారి ధర్శనం చేసుకున్నా నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు. మరియు కలెక్టర్ శ్రీ లక్ష్మి శా ఐ.ఏ.ఎస్.గార్లు.**

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దసరా శరన్నవరాత్రి మహొత్సవాలను పురస్కరించుకొని అమ్మవారి ధర్శనంలో సామాన్య భక్తులకే పెద్దపీట వేయడమే లక్ష్యంగా చేసుకుని నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్., గారు, జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మి శా ఐ.ఎస్.ఎస్.గార్లు అన్ని శాఖలను సమన్వయం చేసుకుని ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకుని పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేయడం జరిగింది.

నగర పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్ గారు, జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మి శా ఐ.ఎస్.ఎస్.గార్లు ఉత్సవాలు మొదలైన మొదటి రోజు నుండి అన్నీ శాఖలను సమన్వయం చేసుకుని ఆధునిక డ్రోన్, సి.సి.కెమెరాల ద్వారా కామాండ్ కంట్రోల్ నుండి పర్యవేక్షిస్తూ ఆయా శాఖల సిబ్బందిని అప్రమత్తం చేస్తూ సమిష్టిగా చర్చించుకుని ఎటువంటి చిన్న లోపాలు లేకుండా ఉండేవిధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఈ నేపధ్యంలో ఈ రోజు సామాన్య ప్రజలు ఏవిధంగా ధర్శనం చేసుకుంటున్నారు వారికి క్యూ లైన్లలో ఎటువంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయి అనే విషయంపై పరిశీలించడానికి పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్ గారు, జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మి శా ఐ.ఎస్.ఎస్.గార్లు ఇతర అధికారులతో కలిసి సామాన్య భక్తులు లాగా వినాయక టెంపుల్ వద్ద నుండి ఉచిత క్యూ లైన్లో నడుచుకుంటూ పర్యవేక్షించడం జరిగింది.

ఉచిత క్యూలైన్ల ద్వారా అమ్మవారి ధర్శనం చేసుకున్న అనంతరం నగర పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ......... అమ్మవారి ధర్శనంలో సామాన్య భక్తులకే పెద్దపీట వేయడమే

లక్ష్యంగా చేసుకుని అన్నీ ఏర్పాట్లను చేయడం జరిగింధని, ఉచిత క్యూ లైన్ల ద్వారా అమ్మవారి ధర్శనానికి ఒక గంటా 30 నిముషాల సమయం పట్టిందని, క్యూ లైన్లలో నడిచే సమయంలో రెండు మూడు సమస్యలు మా దృష్టికి వచ్చాయి వాటిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రసాదం వాటర్ లను ఇస్తే ఎక్కడ పడితే అక్కడ పడవేస్తున్నారు, డస్ట్ బిన్ లు ఉన్నాయని భక్తులకు తెలియజేసేలా చర్యలు చేపట్టాలి, క్యూఆర్ కోడ్ ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నాం, వాటిలో రాని అంశాలు కూడా మా దృష్టికి వచ్చాయి, ఉచిత క్యూ లైన్ ద్వారా అమ్మవారి ధర్శనం చాలా అనుభూతిని ఇచ్చింంచింది. ఎక్కువ సేపు అమ్మవారిని చూసే భాగ్యం మరియు ద్వజ స్థంబాన్ని తాకే అదృష్టం కేవలం ఉచిత లైన్ లలో వచ్చే భక్తులకు మాత్రమే కలుగుతుంది. ఏర్పాట్లు అన్నీ బాగున్నాయి చిన్న చిన్న సమస్యలను సరిచేసుకుంటూ ముందుకు వెళతాము అని తెలిపారు.

జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మీ శా ఐ.ఏ.ఎస్.గారు మాట్లాడుతూ........ సాంకేతికంగా కొత్త కొత్త ప్రయోగాలు మంచి ఫలితాలు ఇస్తున్నాయి, భక్తులు ఏర్పాట్లు చాలా చక్కగా ఉన్నాయి అని చెప్తున్నారు, క్యూఆర్ కోడ్ ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నాం, క్యూ ఆర్ కోడ్ పై భక్తుల నుండి విశేష స్పంధన లభిస్తుంది. దీని వలన చిన్న చిన్న సమస్యలను కూడా సారి చేసుకోగలుగుతున్నాము. భక్తులు గత సంవత్సరం కంటే బాగున్నాయి అని చెప్తున్నారు,సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం, రాబోయే రోజుల్లో మరిన్ని సేవలు అందుబాటులోకి తెస్తాం ఈ రోజు ఇప్పటికే లక్ష మంది పైగా భక్తులు దర్శనం చేసుకున్నారు, మన జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చే సదవకాశం, అందరి సహకారంతో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం అని తెలియజేశారు.

****